మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

## బీఆర్ఎస్ పాలనలోనే నేతన్నల అభ్యున్నతి

- లబ్ధిదారుల విమర్శలు హాస్యాస్పదం
- బతుకమ్మ చీరెల బకాయిలు వెంటనే చెల్లించాలి
- లేదంటే 15న నేతన్నలతో కలిసి మహాధర్నా
- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్

సిరిసిల్ల టౌన్, మార్చి 10: కేసీఆర్ సర్కారు అమలు చేసిన బతుకమ్మ చీరెల పథకంలో లబ్ధిపొందినవారే ఇప్పుడు మాజీ మంత్రి కేటీఆర్, పార్టీని విమర్శించడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ ఆక్షేపించారు. ఆదివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణితో కలిసి మాట్లాడారు. బతుకమ్మ చీరెల ఆర్డర్లు, ప్రాసెసింగ్‌లో లబ్ధిపొందిన తాటిపాముల దామోదర్ ఇప్పుడు అడ్డదిడ్డంగా ఎందుకు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. పార్టీలు మారితే పథకాల పేర్లు మారుతాయి కానీ ప్రజలకు, నేత కార్మికుల లబ్ధికేకూర్చే కార్యక్రమం నిరంతరంగా కొనసాగాలన్న స్పృహ లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 90 రోజులు గడుస్తున్నా నేత కార్మికులు పస్తులు ఉండాల్సిన రోజులు ఎందు కు వచ్చాయో చెప్పాలని నిలదీశారు. పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. నాటి బీఆర్ఎస్ ప్ర భుత్వం ఎందుకు బిల్లులు ఇవ్వలేదని ప్రచా రం చేస్తున్నారని, రైతులకు 3ఎ కరాలకు రైతు బంధు ఇచ్చిన ప్రభుత్వం, నేతన్నలకు ఎందుకు ఇవ్వడంలేదన్నారు. బీఆర్ఎస్ హ యాంలో రూ.3,400కోట్ల ఆర్డర్లు ఇచ్చామన్నారు. కేటీఆర్ నేతృత్వంలో సిరిసిల్లలో జరిగిన అభివృద్ధి గురించి కాంగ్రెస్ నేతలే అనేక సార్లు చెప్పారన్నారు. బతుకమ్మ చీరెల బిల్లుల జాప్యాన్ని నిరసిస్తూ మహాధర్నా చేపడతామన్నారు. పద్మశాలీలను వాడుకుని వదిలేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని మరో వ్యక్తి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎంత మందికి పదవుల్లో అవకాశాలు కల్పించారో ప్రకటించాలన్నారు. సిరిసిల్ల నేతన్నల ఆత్మహత్యలకు చలించిపోయిన కేసీఆర్ ఉద్యమ కాలంలోనే రూ.50లక్షలు అందించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చక్రపాణి మాట్లాడుతూ.. నేతన్నలు బతుకమ్మ చీరెల బకాయిలు చెల్లిస్తారనే ఆశతో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన వెంటనే సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని సన్మానించారని, కానీ ఆయన పట్టించుకోలేదన్నారు. కడుపులో విషం పెట్టుకుని పద్మశాలీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. బతుకమ్మ చీరల మాఫియా అని ఆయన మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కానీ పాలిస్టర్ అసోసియేషన్ సభ్యు లు ఇప్పటికీ అతడిని విశ్వసించడం బాధాకరమన్నారు. బిల్లులు మంజూరుచేయకుండా వస్త్ర వ్యాపారులను బ్లాక్‌మెయిలింగ్ చేస్తున్నాడని ఆరోపించారు. నాడు సిరిసిల్ల నేతన్నలను స్వయంగా ఇంటికి పిలిపించుకుని బతుకమ్మ చీరల పథకాన్ని అమలుచేసింది కేసీఆర్ అన్నారు. నేడు కొంతమంది స్వార్థపరులు అధికార వ్యామోహంతో కాంగ్రెస్ పార్టీలో చేరుకున్నారన్నా రు. వస్త్ర వ్యాపారులను బెదిరిస్తున్నారని, బీఆర్ఎస్ కౌన్సిలర్లను కాంగ్రెస్‌లో చేరాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నేత కార్మికులకు బతుకమ్మ బిల్లులు చెల్లించకుంటే ఈ నెల 15న ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, అర్బన్ బ్యాంకు చైర్మన్ విఠల్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, ఎల్లండి శంకర్, ఏనుగుల ఎల్లయ్య, గౌడ రాజు, మ్యాన రవి, రాపెల్లి దినేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీపై హర్షం

స్వీట్లు పంచుతున్న డీఎం మనోహర్, సిబ్బంది

కలెక్టరేట్, మార్చి 10: ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం పీఆర్సీ ప్రకటించడంపై డిపో మేనేజర్ మనోహర్, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఎం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఉద్యోగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. నిక్కడ ఎస్‌టీఐ ఎల్.సారయ్య, నక్క శ్రీనివాస్, ఎల్ రాంరెడ్డి, పాపారావు, వినయ్, మల్లేశ్, నర్సింహులు, స్వప్న ఉన్నారు.

# కరీంనగర్ కదనభేరికి కదిలిరండి

- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,
- విజయవంతం చేయాలి: కొండూరి


ఇల్లంతకుంట: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చిత్రంలో కొండూరి రవీందర్‌రావు

ఇల్లంతకుంట, మార్చి 10 : కరీనంగర్‌లో ఈ నెల 12న నిర్వహించనున్న కేసీఆర్ కదనభేరి బహిరంగసభకు వెల్లువలా కదిలిరావాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లంతకుంటలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో న్యాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ బండి సంజయ్, కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. కొండూరి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరుకానున్న కరీంగనర్ సభకు కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి సత్తాచాటాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమల్లో విఫలమైందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. ఇక్కడ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ రోండ్ల తిరుపతిరెడ్డి, నాయకులు కేవీఎన్ రెడ్డి, సత్తిరెడ్డి, మల్లారెడ్డి, పరశురాం, ఆరె కొమురయ్య, చందన్, సలీం, గుండ ముత్తయ్య, మామిడి సంజీవ్ పాల్గొన్నారు.

### పెద్దసంఖ్యలో తరలివెళ్లాలి..

ముస్తాబాద్, మార్చి 10: కరీంనగర్ కదనభేరి బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల్లోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంపీపీ జనగామ శరత్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వివిధ గ్రామాల్లో పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించారు. ఇక్కడ మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తుల అంజ య్య , ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, జిల్లా కో అప్షన్ మాజీ సభ్యుడు సర్వర్‌పాషా, మాజీ సర్పంచ్ గాండ్ల సుమతీ, నాయకులు చెవుల మల్లేశ్ యాద వ్, రచమడుగు సంతోష్‌రావు, అన్వర్, నల్ల నర్సయ్య, గూడూరి భరత్, డబ్బేడ రాజు, ముక్క మల్లయ్య, మెంగని బాల్‌లక్ష్మి, శీలం స్వామి, ఎండీ నవాజ్, యాదగిరి, సుంచు సుధాకర్, పల్లె సత్యం రమేశ్, వెంకటేశ్, శ్రీనివాస్, గొండయ్య, జహింగీర్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మాట్లాడుతున్న జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు

### సభను విజయవంతం చేయాలి...

ఎల్లారెడ్డిపేట, మార్చి 10 కరీంనగర్ కదన భేరి సభను విజయవంతం చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్లారెడ్డిపేటలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఇక్కడ తెలంగాణ ఉద్యమకారుడు దరువు ఎల్లన్న, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సుధాకర్‌రావు, సిరికొండ నాగరాజు ఉన్నారు.

### కదనభేరి కరపత్రం ఆవిష్కరణ

సిరిసిల్ల రూరల్, మార్చి10: ఈనెల 12న కరీంనగర్‌లో జరిగే కథనభేరి బహిరంగ సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఎంపీపీ మానస కోరారు. ఆదివారం మండల కేంద్రంలో బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఇక్కడ పూసపల్లి సరస్వతి, బీసీ సెల్ అధ్యక్షురాలు సంధ్యరాణి, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సరోజ, రజిత, శాహేదబేగం, తార ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మానస

## వస్త్ర పరిశ్రమ బంద్‌తో నేతన్నల పస్తులు

మాట్లాడుతున్న మూషం రమేశ్

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 10 : సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బంద్ ఉండడం వల్ల ఉపాధి లేక కార్మికులు పస్తులు ఉంటున్నారని, ప్రభుత్వం కార్మికులకు వెంటనే పని కల్పించాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 11న సోమవారం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం సిరిసిల్ల బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంటనే ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 11న వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాలు, పవర్‌లూం, వార్పిన్, వైపని, ఆసామి, జాఫర్, గుమాస్తా, కండెలు చుట్టే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రంగాల వాళ్లు యజమానులతోసహా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 15 రోజుల నుంచి పూర్తిగా పరిశ్రమ బంద్ పడ్డా కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కార్మికులు, ఆసాములు ఉపాధి కల్పించాలని రోడ్డెక్కి అరుస్తున్నా, కార్మికుల ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఇదిలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో కార్మికుల పరిస్థితి ఇంకా దయనీయంగా మారే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయకులు సిరిమల్ల సత్యం, బింగి సంపత్, నక్క దేవదాస్, బెజుగం సురేశ్, గుండేటి కనకయ్య పాల్గొన్నారు.

## రాస్తారోకోను విజయవంతం చేద్దాం

సిరిసిల్ల రూరల్, మార్చి 10: సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే రాస్తారోకోలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొడం రమణ పిలుపునిచ్చారు. ఆదివారం తంగళ్లపల్లిలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సిరిసిల్ల నేతన్నలకు పని కల్పించేలా చర్యలు తీసుకునేలా నేతన్నలకు మద్దతుగా ఈ రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గణేశ్, సామల నర్సయ్య, రాజమల్లు తదితరులు ఉన్నారు.

# వెన్నుపోటుదారుల్లారా ఖబడ్దార్!

- ద్రోహులే చల్మెడ చల్మెడను విమర్శిస్తే ఊరుకోం
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ, మార్చి 10: వేములవాడ కౌన్సిల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచిన వారే నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావుపై విమర్శలు చేస్తే సహించబోం..ఖబడ్దార్' అంటూ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు వెంగళ శ్రీకాంత్ విరుచుకుపడ్డారు. ఆదివారం చల్మెడ నివాసంలో వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్లుగా గెలిచిన వారు విప్‌ను ధిక్కరించి కాంగ్రెస్‌కు ఓటేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వారు కాంగ్రెస్‌లోకి వెళ్లినా వచ్చిన ఇబ్బందేమీ లేదని..పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఉద్యమ నాయకులుగా మాకు తెలుసన్నారు. వెంగళ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికల్లో తల్లి లాంటి పార్టీకి కొందరు దోహం చేశారని మండిపడ్డారు. కోనరావుపేట మల్కపేటకు చెందిన చల్మెడను స్థానికుడు కాదని అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబు ఫొటో పెట్టలేదని మా ట్లాడిన నాయకుడు గతంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు ఫొటో మీరెన్నిసార్లు పెట్టాడో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. 4వ వార్డు కౌన్సిలర్ మారం కుమార్ మాట్లాడుతూ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయించేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వద్దకు నువ్వే ఎన్నిసార్లు వెళ్లి ప్రాధేయపడ్డావో... ప్రజలకు కూడా తెలుసున్నారు. పార్టీకి నమ్మకద్రోహం చేసిన కౌన్సిలర్లను సస్పెండ్ చేస్తే తలవంచుకోవాల్సింది పోయి.. దేవుడు లాంటి చల్మెడ లక్ష్మీనరసింహారావును విమర్శిస్తే సహించబోమన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్ కౌన్సిలర్లు సిరిగిరి రామచందర్, గోలి మహేశ్, జోగిని శంకర్, నరాల శేఖర్, నాయకులు గన్నమనేని రామారావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతూ అనిల్ కుమార్, వాసాల శ్రీనివాస్, పర్వేజ్, హింగే కుమార్, లిక్కడి మహేందర్, రవిచంద్రాగౌడ్, సందీప్, ప్రేమ్‌చారి, చిన్న జడల శ్రీనివాస్ ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

వేములవాడ రూరల్, మార్చి 10: మండలంలోని ప లు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్ర భుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూ మిపూజ చేయనున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ అ న్నారు. ఉదయం 9 గంటలకు లింగంపల్లిలో ప్రారంభమైన కార్యక్రమం రా త్రి 7 గంటలకు వట్టెంలలో ముగుస్తుందన్నారు.

## సావిత్రీబాయి సేవలు చిరస్మరణీయం

వేములవాడ, మార్చి 10: దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బడుగు, బలహీనవర్గాల స్త్రీలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయ మని వక్తలు కొనియాడారు. ఆదివారం ఆమె వర్ధంతిని రాజన్నసిరిసిల్ల జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. సా విత్రీబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేములవాడలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు మైలారం రాము, అంబటి చంద్రశేఖర్ యాదవ్, లిక్కిడి రమేశ్, సముద్రాల శ్రీనివాస్, పడిగెల నరేశ్, దయ్యాల రాజశేఖర్, సాయి కృష్ణ, శ్రీనివాస్ ఉన్నారు.

ముస్తాబాద్, మార్చి 10: మండల వ్యాప్తంగా సావిత్రీబాయి వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కొమ్ము బాలయ్య, మా జీ ఉప సర్పంచ్ చాడ శ్రీనివాస్, ఎంపీటీసీ బొప్ప శ్రీ ధర్, ఈడుగురాళ్ళ సంతోష్‌గౌడ్, సురేశ్, ఎల్లం, శీలం స్వామి పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ బోనాలు

రుద్రంగి, మార్చి 10: మండలంలోని మానాలలో బద్ది పోచమ్మ బో నా లు ఆదివారం ఘనంగా నిర్వహించా రు. శ్రీ శంభు లింగేశ్వర స్వామివారి క ల్యాణం తెల్లారి బోనాలు తీయడం ఆనవాయితీ. మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా శంభు లింగే శ్వరస్వామి టెంపుల్ పక్కనున్న బద్ది పోచ మ్మ ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించారు. పిల్లాపాపను సల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, వీడీసీ చైర్మన్ కొమ్ము రవీందర్, బాదనవేని రాజారాం, రాజేశం, కోడూరి రమేశ్, జక్కు మోహన్, తిక్క భూమన్న, దిలీప్ ఉన్నారు.

## విగ్రహావిష్కరణ

కోనరావుపేట, మార్చి 10: మండలంలోని సుద్దాలలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని యంగ్ యాదవ యూత్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ కాశవేణి మమతా మహేశ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేశ్‌యాదవ్ చేతుల మీదుగా అవిష్కరించారు. ఇక్కడ యాదవ సంఘం అధ్యక్షుడు కుంటెల్లి రాజయ్య, రామస్వామి, ఎల్లయ్య, యూ త్ అధ్యక్షుడు కుంటె ల్లి పర్శరాములు, మాజీ ఉపసర్పంచ్ ఎర్రవెల్లి నాగరాజు, కచ్చకాయల ఎల్లయ్య ఉన్నారు.

# కూలీలపై కరెంటు కాటు

- పొలాన్ని కాపాడుకునేందుకు బోర్ మోటర్ లోతుకు దించిన రైతు
- విద్యుత్ తీగలకు పైపులు తగలి నలుగురు కూలీలకు విద్యుత్ షాక్
- అక్కడికక్కడే ఒకరి మృతి
- మరో ముగ్గురికి తీవ్రగాయాలు
- కోనరావుపేట మండలం బావుసాయిపేటలో ఘటన

భూమయ్య (ఫైల్)

కోనరావుపేట, మార్చి 10: బోరులో నీరు అడుగంటి పోవడంతో మరిన్ని పైపులు దించుతుండగా నలుగురు కూలీలు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. అందులో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరో ముగ్గురికి తీవ్రంగా గాయపడ్డారు. కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట లో ఆదివారం జరిగిన ఈ విషాదకర ఘటనకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తిక్కల భూమయ్య అనే రైతు తనకున్న ఎకరం భూమిలో బోరుబావి ఆధారంతో వరి సాగుచేసుకున్నాడు. వరి గొలక దశకు వస్తుండగా బోరులో నీళ్లు అడుగంటి పొలానికి సరిపోక పోవడంతో మరిన్ని పైపులను దించడానికి సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పంబల్ల భూమయ్య(38), పంబల్ల రాజు, కర్నాల శ్రీనివాస్, కర్నాల మహేశ్ అనే కూలీలు తిక్కల భూమయ్య పొలం పక్కన ఉన్న మరో రైతు బోనాల రాములు మోటారు పైపులను దించుతున్నారు. దీంతో భూమయ్య తన పంట పొలానికి నీరు అందడం లే దని, తన బోరులో పైపులు దించాలని కూలీకి పిలిచాడు. ఈ క్రమంలో బోరు మోట ర్ పైపు లు దించుతుండగా పైన ఉన్న హై వోల్టోజీ విద్యుత్ మెయిన్ తీగలకు పైపులు తగిలాయి. దీంతో వాటిని పట్టుకుని ఉన్న నలుగురికి విద్యుత్ షాక్ తగిలింది. ఇందులో పంబల్ల భూ మయ్య (38) అక్కడికక్కడే మృ తిచెందాడు. పంబల్ల రాజు కుడి చేయి కాలిపోయింది. మరో ఇద్దరు కర్నాల శ్రీనివాస్, మహేశ్ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన రైతులు బాధితులను వేములవాడ ఏరియా దవాఖానకు తరలించారు.

### ఆ కుటుంబం వెంటే మృత్యువు..

గుంట జాగ లేక రోజు వారీగా కూలీ పనిచేసుకుంటూ కుటుంబ భారాన్ని మోస్తున్న పంబల్ల భూమయ్య కుటుంబాన్ని మృత్యువు ఏదో రూపంలో వెంటాడుతూనే ఉంది. అతని చిన్నతనంలోనే తండ్రి రాజారాం మృతి చెందగా, రెండేళ్ల కిందట ఆనారోగ్యంతో బాధపడుతూ సోదరుడు రమేశ్ మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కో ల్పోయింది. 'మాకు దిక్కెవరు.. పిల్లల్ని విడిచిపోతివా..' అంటూ మృతుడి భార్య అనిత మృతుదేహంపై పడి రోదించిన తీరు అందరిని కలిచివేసింది. భూమయ్యకు కూతురు గౌతమి (13), కొడుకు రేశ్వంత్ (8) ఉన్నారు. కాగా, ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే వేములవాడ ఏరియా దవాఖానకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అరుణ హుటహుటినా చేరుకుని, గాయపడిన వారిని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని బాధిత కుటుంబాలకు మేమున్నామంటూ భరోసా కల్పించారు.

### మృతదేహంతో హైడ్రామా

విద్యుత్ షాక్‌తో మరణించిన భూమయ్య మృతదేహాన్ని వేములవాడ ఏరియా దవాఖాన నుంచి బంధువులు అంబులెన్స్‌లో బావుసాయిపేటకు తరలించేందుకు సిద్ధంకాగా, మృతదేహంతో ధర్నా చేస్తారేమోనని తెలుసుకున్న ఎస్ఐ అంజనేయులు చందుర్తి మండలం బండపల్లిలో అడ్డుకున్నారు. వెంటనే మృతుదేహాన్ని సిరిసిల్ల ఏరియా దవాఖానకు పోస్టుమార్టం కోసం తరలించారు. కొంతసేపు మృతదేహాన్ని అంబులెన్స్‌లో అటూ ఇటూ తింపగా హైడ్రామా నెలకొంది.

వేములవాడ దవాఖానలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## పారాలింపిక్స్ కమిటీ సభ్యుడిగా బాబు

బాబు

రుద్రంగి, మార్చి 10: మండల కేంద్రానికి చెందిన సింగారపు బాబు అనే దివ్యాంగ క్రీడాకారుడు పీసీఐ(పారాలింపిక్స్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఆఫ్ ఇండి యా) సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ 2012లో సాధారణ దివ్యాంగ క్రీడాకారుడిగా ప్రస్థానం ప్రారంభించిన తనకు పారాలింపిక్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఆఫ్ ఇండియాలో సభ్యుడిగా అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాబు పలు పారా త్రోబాల్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి ప్రస్తుతం ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యుడిగా ఎంపిక కావడంతో గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళ హత్యపై కొనసాగుతున్న విచారణ

వీర్నపల్లి,మార్చి10: మండలంలోని వన్‌పల్లిలో శివరాత్రి మల్లవ్వ(42) నుదుండగులు కిరాతకంగా హత్యచేసిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతున్నది. కోనరావుపేట, వీర్నపల్లి, సిరికొండ మండలాల నుంచి వన్‌పల్లికి వెళ్లే దారిలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితులు హత్య చేసిన అనంతరం మహిళపై, ఇంట్లో కారం చల్లి వెళ్లడంతో జాగిలాలు గుర్తుపట్టలేదు. క్లూస్ టీం క్షుణ్ణంగా పరిశీలించి, వేలిముద్రలు సేకరించారు. హత్యకు ముందు రోజు రాత్రి ఇద్దరు, మల్లవ్వ చిరునామా గురించి ఆరా తీసినట్లు తెలిసింది. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. కాగా ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

# లోకహితం కోరే కవిత్వం రావాలి

- లోకకవి వాగ్గేయకారుడు అందెశ్రీ
- రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారం ప్రదానం

వంశీకృష్ణకు రంగినేని ట్రస్ట్ ఎల్లమ్మ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న అందెశ్రీ

తెలంగాణ చౌక్, మార్చి 10: లోకహితం కోరే కవిత్వం రావాలని కవి వాగ్గేయకారుడు అందెశ్రీ ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రంగినేని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కార ప్రదానం కార్యక్రమానికి హాజరై, మాట్లాడారు. సమాజంలో అత్యంత ప్రభావం చూపే సాహిత్యాన్ని ఆదరిస్తున్న రంగినేని ట్రస్ట్ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మనిషిని కేంద్రంగా చేసుకొని తన కవిత్వాన్ని ఆవిష్కరించిన కవి వంశీకృష్ణ ఈ ఏడాది రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారం అందుకోవడం అభినందనీయమన్నారు. ఈనాడు తెలంగాణ సంపాదకులు డీఎన్ ప్రసాద్, తెలంగాణ రచయితల వేదిక జాతీయ అధ్యక్షుడు జగన్నాథం, రంగినేని మోహన్‌రావు, మద్దికుంట లక్ష్మణ్, నవీన్‌కుమార్, నారాయణ, పరశురా